


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 26TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 179 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 25 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 179 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దేవాదాయ భూములను రక్షించండి

హైడ్రాకమిషనర్ రంగనాథ్‌ను కోరిన మంత్రి సురేఖ



## అల్పపీడన ప్రభావంతో

# మళ్లీ వర్షాలు

**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**

**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**

**హైదరాబాద్,సెప్టెంబర్25:**
తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో





## దేశ రక్షణ రంగాన్ని మరింత

# బలోపేతం చేస్తాం

### ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:**
ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు,

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల

# పాత్ర కీలకం

**రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం**

**రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం**

**రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ**

**మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి**

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్25:

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం



# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

**వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం**

**ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:**

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



## వర్షాలపై వాతావరణ శాఖ

# హెచ్చరిక

**అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశం**



## మద్యం దుకాణాల కేటాయింపు

# షెడ్యూల్ ఖరారు



హైదరాబాద్, సెప్టెంబర్25:

మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా- ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# తప్పు చేయను..తప్పులు చేసేవారిని వదలను

అమరావతి,సెప్టెంబర్25: తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు- గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా

రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇకపోతే మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు- చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు.సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లిపోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్నర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల

# పాత్ర కీలకం

ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.


# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

### వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

### ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్25: బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ



పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## వర్షాలపై వాతావరణ శాఖ

# హెచ్చరిక

హైదరాబాద్,సెప్టెంబర్25:

తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## దేశ రక్షణ రంగాన్ని మరింత

# బలోపేతం చేస్తాం

ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయీకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

## మద్యం దుకాణాల కేటాయింపు

# షెడ్యూల్ ఖరారు

రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# దేవాదాయ భూములను రక్షించండి

## హైడ్రాకమిషనర్ రంగనాథ్‌ను కోరిన మంత్రి సురేఖ



హైదరాబాద్,సెప్టెంబర్25: దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా సాయం చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిరక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని మంత్రి చాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విజయంతంగా పూర్తి చేసినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న దేవాదాయ శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా ముఖ్యమంత్రి అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్ వివరణ ఇచ్చారు. అందుకోసం ప్రభుత్వ పరంగా శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని కోరారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను రంగనాథ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

హైదరాబాద్,సెప్టెంబర్25: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.

# దసరా పండుగకు ప్రత్యేక బస్సులు

## డిపో మేనజర్ సరిత దేవి

మద్నూర్ /సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

దసరా పండుగ సందర్భంగా జె.బి.యస్. నుండి బాన్సువాడ కు ప్రత్యక బస్సుల సౌకర్యం కల్పించడం జరిగిందని డిపో మేనజర్ సరిత దేవి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. తేది 27-09-2025 నుండి 01-10-2025 తేది వరకు పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా వారి ప్రయాణం సౌకర్యం వంతంగా కలుగే విధంగా ప్రత్యక స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. అలాగే తేది 05-10-2025 నుండి 06-10-2025 తేది వరకు బాన్సువాడ నుండి జె.బి.యస్.కు ప్రత్యక బస్సుల సౌకర్యం కల్పిస్తున్న సందర్భంగా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**దసరా లక్కీ డ్రా**

దసరా పండుగ సందర్భంగా తేది 27-09-2025 నుండి 06-10-2025 వరకు సెమీ - డీలాక్స్, డీలాక్స్, సూపర్ లగ్జరి బస్సులలో ప్రయాణం చేసి మీ పేరు, ఫోన్ నంబర్ బస్సు టికెట్ వెనుకాల వ్రాసి బాన్సువాడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన డబ్బాలో వేయగాలని తెలిపారు. నిజామాబాద్ రిజియాన్ పరిధిలో గల అన్ని డిపోల టికెట్ లను రీజినల్ లెవల్ లో డ్రా తీసి మొదటి బహుమతి గెలుచుకున్న వారికి 25,000 ( ఇరువైదు వేల ) రూపాయలు, రెండవ బహుమతి గెలుచుకున్న వారికి 15,000 (పదాగెను వేల ) రూపాయలు, మూడవ బహుమతి గెలుచన్న వారికి 10,000 (పది వేల ) రూపాయల బహుమానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ లక్కీ డ్రా అవకాశాన్ని బస్సులో ప్రయాణం చేసి సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి తెలిపారు.

### యాత్ర దానం చేయండి ఆనందాన్ని పంచుకోండి : డియం సరిత దేవి

బాన్సువాడ డిపోలో యాత్ర దానం చేయండి ఆనందాన్ని పంచుకోండి అనే కార్యక్రమం చేపట్టి దాతలకు వేడుకోవడం జరుగుతుంది డిపో మేనేజర్ సరిత దేవి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు . యాత్ర దానం చేయడం మూలంగా భగవంతుడు మనకు పుణ్యం రాబట్టుకునే సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. యాత్ర దానం ప్రధాన ఉద్దేశం పేద ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు, అంగవైకల్యం కలిగిన వారికి, తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు వారికి యాత్ర దానం మూలంగా ప్రసిద్ధ ప్రదేశాలు, దేవాదాయ ప్రదేశాలు, లాంటి ప్రదేశాలకు తీసుకోవెల్లి వారి జీవితాలలో ఆనందాన్ని నింపి పుణ్యం రాబట్టుకోవాలని కోరారు. సామజిక సేవా ద్వారా రాజకీయ నాయకులు, వ్యాపారస్థులు, ఉన్నత అధికారులు యాత్రదానం కొరకు వారం రోజుల ముందే బస్సులను బుకింగ్ కొరకు డిపో మేనజర్ ఫోన్ నంబర్ 9959226020 నంబర్ కు కాల్ / నేరుగా వచ్చి బుకింగ్ చేసుకోవాలని కోరారు. దూరపు ప్రదేశాన్ని బట్టి బస్సులో తీసుకోవెళ్తున్న ప్యాసింజర్ ను డబ్బులు ఆర్టీసీ కు కట్టి యాత్ర దానం బస్సు బుకింగ్ చేసుకోవాలని



కోరారు భారత దేశంలో ఆయా రాష్ట్రాలలో ఉన్నటువంటి ప్రదేశాలు, దైవ దర్శనాలకు తీసుకోవేళ్ళాచ్చునని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సామజిక సేవాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం.



**మహబూబాబాద్/కేసముద్రం /సెప్టెంబర్ 25/కేసముద్రం :-**

దన్నసరి గ్రామంలోని చిన్ననాటి మిత్రుడు ఆత్మీయ సహోదరుడు మృదుస్వభావి పట్ల వెంకన్న,గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో పక్షవాతం పెరాల్సిస్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటూ ఎలాంటి జీవన ఉపాధి లేక కుటుంబం గడవక హాస్పిటల్ వెళ్లేందుకు కూడా కనీసం డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా వెంకన్న కుటుంబ ఆర్థిక దీన పరిస్థితిని తెలుసుకొని కేసముద్రం 1993 ం 94 క్లాస్ మెంట్ ఎస్ ఎస్ సి , బ్యాచ్,గ్రూపు అధ్యక్షులు నల్లతీగల రవి ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు విషయం తెలిసిన వెంటనే అందరూ కూడా మంచి మనసుతో స్పందిస్తూ మిత్రుడికి ధైర్యం చెబుతూ వారి కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని చెబుతూ వారి కుటుంబానికి రూ,24000 / రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో1993 - 94 ఎస్ఎస్సి బ్యాచ్ క్లాస్ మెంట్ మిత్రులు ,పోతు కంటి వీరభద్ర చారి,బోనగిరి శ్రీధర్ ఐరన్ షాప్, పరంకుశం శ్రీధర్, ధరావత్ బాలు,మాజీ ఎంపిటిసి మేడి శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్ కరెంట్ పోలేపాక శంకర్ విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు,కాలేపాక మహేందర్,పాస్టర్ జల్లే యాకాంబరం,పట్ల రవి, లింగాల శ్రీను,తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మొట్టమొదటిసారి గెలిచిన బి ఎం ఎస్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మరో మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన పరిశ్రమలకు నిలయమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత 35 ఏళ్లుగా జరుగుతున్న వెరిఫికేషన్ ఎన్నికల్లో బి ఎం ఎస్ యూనియన్ ఎన్ టి పి సి లో గెలవడం కార్మిక వర్గంలో చర్చనీయ అంశమైంది. సింగరేణిలో ఒక్క డివిజన్లో కూడా ఏనాడు బిఎంఎస్ గెలవలేదు. అటు రామగుండం ఎరువుల కర్మాగారంలో కూడా బిఎంఎస్ ప్యానల్ గెలిచిన దాఖలలేదు. 1994 రామగుండం ఎన్టిపిసి లో మొదటిసారి జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో బిఎంఎస్ గెలిచి ఆరోజు కొత్త రికార్డు నెలకొల్పింది. ఆ తర్వాత జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో ఏ నాడు బి ఎం ఎస్ విజయం సాధించలేదు. 1200 కు పైగా కార్మికులు ఉండే ఎన్టిపిసి రామగుండంలో క్రమంగా ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ప్రస్తుత 212 మంది మాత్రమే ఉద్యోగులు ఉన్నారు. గత ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బిఎంఎస్ ఈసారి విజయ బావుటా ఎగర వేసింది. మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న వడ్డేపల్లి రామచందర్ సంవత్సరం క్రితం ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. దాంతో ఈసారి బిఎంఎస్ కు నాయకత్వం లేకుండా పోయిందని అనుకున్న తరుణంలో రామచందర్ గత నాలుగు రోజులుగా రామగుండం ఎన్టిపిసి లో ఉద్యోగుల ను కలుసుకొని చక్రం తిప్పారు. రెండు రోజుల క్రితం వరకు ఐఎన్టీయూసీకి ఎదురు లేదు అనుకున్న తరుణంలో రామ్ చందర్ తెర వెనుక ఉండి చాణుక్యం నడిపించాడని అంటున్నారు. అయితే యువతరం ఓటర్లు కూడా చేసిన



ప్రచారం ప్రసంగాలు ఉద్యోగులను ఆకట్టుకున్నాయి. ఐఎన్టీయూసీలో బాబర్ సలీం పాషా తప్ప ఈసారి క్రింది స్థాయి నాయకులు ఉద్యోగుల్లో తమ ప్రభావాన్ని చూపించడంలో విఫలమయ్యారు. పైగా అందరు నాయకుల వల్ల ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఇవన్నీ బిఎంఎస్ కు కలిసి వచ్చాయి. బి ఎం ఎస్ నాయకుల్లో యువతరం మినహా పాతతరం నాయకుల్లో సరైన ప్రసంగం చేసిన వారు కూడా లేరు. గత మూడు ఏళ్లుగా అధికారంలో ఉన్న యూనియన్ను ఏనాడు విమర్శించడం గాని వాల్ పోస్టర్ వేయడం గాని చేయలేదు. దీంతో బిఎంఎస్ లో బలమైన నాయకత్వమే లేదని చాలామంది మళ్లీ ఐ ఎన్ టియు సి వైపే మొగ్గు చూపారు. కానీ ఆశ్చర్యకరంగా బి ఎం ఎస్ 8 ఓట్ల తేడాతో విజయం సాధించడం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఇతర పరిశ్రమల్లో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపింది. బిజ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగే ఎన్నికల్లోనైనా బిజెపి బిఎంఎస్ గెలుస్తుందని ఎన్టిపిసి లో నిరూపణ అయిందని రామగుండం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో సింగరేణి సంస్థలు కూడా ఐ ఎన్ టి యు సి ఎక్కువ డివిజన్లో గెలిచినప్పటికీ ఓడిపోయింది. మొత్తానికి ఎన్టిపిసి లో బిఎంఎస్ విజయం బిఎంఎస్ కు కొత్త ఊపిరి ఊదినట్టయింది.

## ఎంపీ నిధుల నుండి పతేషాపూర్ కు వీదీలైట్లు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 25:**

దసరా. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎంపీ కడియం కావ్య నిధుల నుండి మంజూరయిన రూ.2 లక్షల విలువైన హైమాక్స్ వీధిలైట్లను కాంగ్రెస్ నాయకులు గురువారం సంచాయతీ కార్యదర్శి మహేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా వీధిలైట్ల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొట్టం భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హయత్ ఆలీ, గాజులపాటి మహేందర్, షబ్బీర్, పెండల తిరుపతి. గొట్టం కరుణాకర్ రెడ్డి, కాసం శ్యాంసుందర్, యామంకి మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ -కామారెడ్డి)**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) లిజుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మి కాంతారావు గారి ఆదేశాల మేరకు డో%శీ%గ్లీ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజానన్ దేశాయ్ గారి చేతుల మీదుగా లబ్దిదారులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్ , శివాజీ పటేల్ , దినదయాల్ పటేల్, ఉమాకాంత్ పటేల్, యునుస పటేల్ ,లక్ష్మణ్ పటేల్, నాగేష్ పటేల్, శివా రెడ్డి, విలాస్, సాయలు గోండా,లక్ష్మణ్, అర్జున్ పటేల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే నియోజకవర్గం అభివృద్ధి.

### కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. జమ్మికుంట పట్టణంలో హుజరాబాద్ , జమ్మికుంట మున్సిపాలిటీలకు 30 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలభిషేకం చేసి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా దేశని కోటి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు 15 కోట్లు 15 కోట్లు చొప్పున 30 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి తగ్గుతుందని అన్నారు. కొంతమంది నాయకులు కావాలని వాళ్ళ వ్యక్తిగత స్వార్థం కోసం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే మా ద్వారానే నిధులు విడుదల అయ్యాయని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ఎవరు మీరు చెప్పే మాయ మటలు నమ్మే



పరిస్థితిలో ఎవరు లేరని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని, ఇందిరమ్మ కాలం నుండి, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రజల గుండెల్లో నాటుకుపోయిందని కోటి గుర్తు చేశారు. 10 ఏళ్ల కాలంలో ఏ ఒక్క పేదవారికి ఇండ్లు ఇచ్చిన దాఖలు లేవని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి కట్టించారని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదని దేశిని కోటి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయితే మేమే నిధులు తీసుకొచ్చామని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి .ఎలగందుల సరూప శ్రీహరి. దేశిని రాధా సదానందం. శ్రీపతి నరేష్ .రవి కంటి రాజు. పిట్టల శ్వేత రమేష్. కుదాడి తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్. పంజాల అజయ్. చిన్నింటి నాగేందర్. దొడ్డి సదానందం. మైస రమేష్. పాతకాల రమేష్ .సతీషు ప్రవీణ్ . లింగారావ్ .నరసయ్య.సునీల్ . ఖలీల్ .తదితరులు పాల్గొన్నారు.




## 5వ రోజు బతుకమ్మ సంబరాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిలుకలయ్య గుడిలో ఘనంగా 5వ రోజు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మను స్వాగతిస్తూ గురువారం రాత్రి వర్షం సైతం లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మ ఆడి పాడుతున్నారు. వందలాది మది మహిళలు గుడి ఆవరణలో బతుకమ్మలు ఆడడం అందరిని విశేషంగా ఆకర్షించింది. ఇందుకు పైన ఏర్పాట్లు ఆర్యవైశ్య సంఘం చేసింది. పెద్ద బతుకమ్మను పేర్చి చుట్టూ మహిళలు పాటలు పాడుకుంటూ బతుకమ్మటాడారు.



## మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షులు గా మద్ధుల ప్రశాంత్ పటేల్

**కరీంనగర్/వీణవంక/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో మున్నూరు కాపు యూత్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షులు గా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ మండల అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ను వీణవంక లో మరింత బలోపేతం చేస్తానని, నాపైన నమ్మకంతో యూత్ అధ్యక్షులుగా నన్ను నియమించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి, పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి





### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి
### మాజీ ఎంపీ నామా

**ఖమ్మం సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**

ఖమ్మం కార్పొరేషన్, మమతా హాస్పిటల్ ప్రాంగణం లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రతి గల్లీ తిరిగానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఖమ్మం అసెంబ్లీ అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రఘునాథపాలెం మండలానికి జిల్లాలోనే అత్యధిక రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని నామా పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి ఓటరింటికీ వెళ్లి కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, పువ్వాడ అజయ్ మంత్రి గా చేసిన కృషి, తాను ఎంపీగా సాధించిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండో ఏడాదికి చేరుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు బాధ్యత అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రైతుల సమస్యల విషయంలో కెసిఆర్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత రాకుండా చూసుకున్నారని, కరోనా తర్వాత కేసీఆర్ సూచన మేరకు పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించి యూరియా కొరత లేకుండా రైలు వ్యాగన్ల ద్వారా యూరియా ను రాష్ట్రానికి తెప్పించారని వివరించారు. రైతుల కోసం నాడు గోడౌన్ సామర్థ్యం పెంచి, ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును తెలియజేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రజలే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారని ఇది ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ అర్జేసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల భూహక్కులకు మొదటి ప్రాధాన్యం





### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద ఎంట్రీ అండ్ ఎగ్జిట్ వద్ద గ్రీన్ ఫీల్డ్ హై వే పనుల పరిశీలన

**ఖమ్మం సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**

ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

హైవే పనుల పరిశీలన

మంత్రి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద హైవే పనులను ఎంట్రీ%-%ఎగ్జిట్ ప్రాంతంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే ఇచ్చిన ధరకు అదనంగా 12 శాతం నష్టపరిహారం రైతుల డిమాండ్ ప్రకారం చెల్లించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు.

మిగిలిన ముక్కల భూములకూ నష్టపరిహారం

హైవే నిర్మాణంలో ముక్కలుగా మిగిలిన రైతు భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని మంత్రి సూచించారు. రైతుల సాగు ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లను నిర్మించాలని ఆదేశించారు. అలాగే అవసరమైన మేర డ్రెయిన్‌లను కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాం దాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ,
# అభివృద్ధి కార్యక్రమాలు అమలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
### మంగలితండ గ్రామంలో 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు
### కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ, సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**







ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, గురువారం అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తల్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.

పెరికసింగారం గ్రామంలో మంత్రి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ





### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### వైభవంగా కలెక్టరేట్ లో అట్ల బతుకమ్మ వేడుకలు
### కలెక్టరేట్ లో నిర్వహించిన అట్ల బతుకమ్మ సంబరాలలో పాల్గొని, మహిళలతో కలిసి బతుకమ్మ అడిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.

ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ వేడుకలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నిరుద్యోగ యువత ర్యాలీ

ఖమ్మం,సెప్టెంబర్25 జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత కదం తొక్కారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఖమ్మం వీధులు నిరుద్యోగుల నినాదాలతో మార్మోగిపోయాయి. ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొన్న మానుకోటలో, ఈ రోజు ఖమ్మంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కిన తీరు చూస్తుంటే రేవంత్ రెడ్డి ఉద్యోగం త్వరలో ఊడిపోవడం ఖాయమనిపించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ జరిగిందని దేశమంతా ప్రచారం చేస్తున్నారు. కానీ, అసలైన ఓట్ చోరీ తెలంగాణలో జరిగింది అదే నిరుద్యోగు యువత ఓట్ల చోరీ అని విమర్శించారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నోటికొచ్చిన హామీ ఇచ్చింది. కానీ, తమకు ఉద్యోగాలు రాగానే నిరుద్యోగులను మరిచిపోయారు. ఎన్నికల్లో ప్రచార సామగ్రిని ఎలా వాడుకొని వదిలేస్తారో అలాగే నిరుద్యోగులను సైతం ప్రచారానికి బస్సు యాత్రలకు వాడుకొని వదిలేశారు. గ్రూప్ -1 ఉద్యోగాల రూపంలో తెలంగాణ ఉద్యోగాల చోరీ కూడా బట్టబయలు అయింది. ఇప్పుడు ఆ ఓట్ల చోరీని కప్పిపుచ్చుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరుద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు- ఖర్చు చేస్తుంది అని రాకేశ్ రెడ్డి ఆరోపించారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ 2025 గడ్డం జగదీశ్వర్ కు ఘన సన్మానం

(శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో)

ఈ నెల 25న హైదరాబాద్ లోని లక్డికాపూల్, బిర్లా ప్లానిటోరియం లోని, భాస్కరా ఆడిటోరియం లో జరిగిన శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ టీచర్స్ ఎక్సెలెంట్ అవార్డు – 2025 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన గడ్డం జగదీశ్వర్ ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎం. ఎల్.సి. మలక కొమురయ్య జగదీశ్వర్ ను ఘన సన్మానం చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన జగదీశ్వర్ ను ప్రతేకంగా అభినందించారు. శారదా ఎడ్యుకేషనల్ హైదరాబాద్ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జగదీశ్వర్ స్వగ్రామం కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం కొండపలకల గ్రామం. పూర్వపు కరీంనగర్ జిల్లాలో కూడా జిల్లా ఆంగ్లం రిసోర్స్ పర్సన్ గా రాణించిన గడ్డం జగదీశ్వర్ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా లో కూడా ఆంగ్లం సబ్జెక్ జిల్లా రిసోర్స్ పర్సన్, రామగుండం మండలం , ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లి, అన్నపూర్ణ కాలనీ. ఎన్ . టి. పి. సి. లో ఆంగ్లం ఉపాధ్యాయుడు ఈ ప్రతిష్టాకరమైన అవార్డ్ అందుకున్న గడ్డం జగదీశ్వర్ ను జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు , స్నేహితులు అభినందనలు తెలిపారు. జగదీశ్వర్ ఆంగ్లం సబ్జెక్టు బోధిస్తున్న ప్రతి ఇన్నోవేటివ్, లక్ష్యాత్మక బోధన విధానాలను, టెక్నాలజీ బోధనా వ్యూహాలు, పాటిస్తూ విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్ లో మంచి మార్గదర్శకత్వం వహిస్తు, అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ, ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలుస్తూ, ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ క్వాలిటీ ఎడ్యుకేషనల్ వ్యూహాలను అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా విద్యా ప్రణాళికలు రూపొందించాలని, అర్థవంతమైన బోధనా వ్యూహాలు అమలు చేయాలని తోటి ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తూ విద్యా రంగానికి గతంలో పది సంవత్సరాలు ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేసి వివిధ పాఠశాలల నుండి ప్రశంసలు అందుకొని ప్రస్తుతం 26 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందిస్తున్న, వీరు ఎక్కడ పనిచేసినా సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో , దృఢదీక్ష తో పనిచేస్తూ, ఇంటింటా చదువుల పంట, పాఠం వింటారు కథ చెబుతారు లాంటి సృజనాత్మక కార్యక్రమాల పేరుతో విద్యార్థులకు ఇంటింటికి లైబ్రరీ పుస్తకాలు , (ఇంటింట విజ్ఞాన భాండాగారం ) అందించి పుస్తక పఠనంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి పాటుపడుతూ, కరోనా కాలంలో కూడా ఆన్లైన్ క్లాసెస్, జూమ్ క్లాసెస్ నిర్వహించి జాతీయ స్థాయి కథల పోటీలో విద్యార్థులను పాల్గొనేలా చేసి ప్రశంస పత్రాలు మరియు నగదు బహుమతులు పొందేలా కృషి చేసినారు. కరోనా కాలంలో ఎన్.ఎం.ఎం.ఎస్. స్కాలర్షిప్ కొరకు ఆన్లైన్ క్లాసెస్ నిర్వహించి స్కాలర్ షిప్ వచ్చే విధంగా శిక్షణ ఇచ్చి సఫలీకృతులయ్యారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైయినింగ్ కోర్సెస్ అస్సాం రాష్ట్రంలోనీ గౌహతి, హైద్రాబాద్ మరియు రాజస్థాన్ రాష్ట్రం లోని ఉదయపూర్ లాంటి జాతీయ శిక్ష కేంద్రాలలో ట్రైనింగ్ కొరకు ఎంపికై , హాజరైన వీరు సృజనాత్మక వ్యూహాలతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఇంతటి ప్రతిభ కలిగిన జగదీశ్వర్ , జాతీయ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాలకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచిన జగదీశ్వర్ మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అవార్డ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రశంసలు, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలామ్స్ మిషన్ " లీడ్ ఇండియా ఫౌండేషన్ " నేషనల్ లెవల్ బెస్ట్ టీచర్ " అవార్డ్, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ వారి " గురు దేవో భవ " అవార్డ్, త్రేతా యుగ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విజనరి బెస్ట్ టీచర్ అండ్ మెంటార్ అవార్డ్, ఇవే కాకుండ " గ్రామీణ కళాజ్యోతి " అవార్డ్, శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా ప్రశంసలు ఇలా వివిధ సంస్థల ఆధ్వర్యంలో మన్ననలు, అవార్డ్స్ పొందుతూ , ఆంగ్లం సబ్జెక్ జిల్లా, స్టేట్ రిసోర్స్ పర్సన్ గా, డిజిటల్ లెసన్ ప్రెజెంటర్ గా, రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఇండియా, బెంగళూర్ లో నాలుగు నెలల పాటు సర్టిఫికెట్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ శిక్షణ పొందిన వీరు, ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకుంటూ ఉపాధ్యాయులను, విద్యార్థులను విద్యా విషయాలపై ప్రోత్సహిస్తూ, ఆతను పనిచేసిన ప్రతి పాఠశాలలో " ఒక నిమిషం ఇంగ్లీష్ మాట్లాడుట " అంశమును ప్రత్యేక పఠన%శ% గా డిజిటల్ టెక్నాలజీ అందిపుచ్చుకుంటూ, వాట్సాప్ గ్రూపులలో ఆంగ్లం సబ్జెక్ బోధన విధానాలను ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల ఆంగ్లం ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ , ఉత్తేజిత పరుస్తూ, ఉపాధ్యాయ శిక్షణలైన నిష్ట, ఉన్నతి, కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ లలో, కాంప్లెక్ సమావేశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాలు నిర్వహిస్తూ జిల్లా రిసోర్స్ పర్సన్ గా కీ రోల్ పోషిస్తూ, పెద్దపల్లి జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఫౌండర్గా గత పది సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు స్పెల్ బీ, ఇంగ్లీష్ ఒలింపియాడ్ లాంటి సృజనాత్మక కార్యక్రమాలను చేపడుతూ, " ఎల్లా ఐ పాస్ బుక్లెట్" లో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే ప్రత్యేక పరీక్షాంశాలు రూపొందిస్తూ పుస్తక%శ% లోని అంశములు రచయితగా రానిస్తూ, విద్యార్థుల ఆంగ్లం భాషలో సర్వతోముఖాభివృద్ధికి, విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు, హరితహారం, మొక్కల పెంపకం, విద్యార్థుల కోసం కృషి చేస్తూ, సహ పాఠ్యాంశాలు ఐన సాంస్కృతిక మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలలో హైద్రాబాద్ మరియు మధ్యప్రదేశ్ లోని పచ్మరి లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ కౌన్సిలర్ శిక్షణ పొందిన వీరు పాఠశాలల్లో ఇంప్లిమెంటేషన్ చేస్తూ స్కౌట్స్ లక్ష్యాలు నెరవేరేదానికి విద్యార్థుల్లో క్రమశిక్షణ , దేశభక్తి పెంపొందేలా అభివృద్ధి పథాన నడిపిస్తు, పెద్దపల్లి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సమగ్రశిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ గా సమర్థవంతంగా పనిచేసి, పాఠశాలల అభివృద్ధి కి కృషి చేసిన వీరు జిల్లా, రాష్ట్ర అధికారులచే మన్ననలు పొందుచున్న గడ్డం జగదీశ్వర్ కు ఈ అవార్డ్ రావడం జిల్లా విద్యా సంస్థలు, విద్యాభిమానులు, విద్యార్థులు, యువత, మేధావులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# వేతనాలు చెల్లించి కుటుంబాల ఆదుకోండి –గోపతి ప్రవీణ్

ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)

పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది సకాలంలో వేతనాలు అందించి పండగ పూట కుటుంబాల నాదుకోవాలని కోరిన గోపాలమిత్ర జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని పండగ పూటపస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని వెంటనే ప్రభుత్వం చర్య తీసుకొని సకాలంలో జీతాలు అందించి పండగ పూట మా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు అదేవిధంగా గోపాలమిత్రులుపశుశవర్ధక శాఖ లో గత 25 సవచ్చరాలు గా విధులు నిర్వహిస్తున్న మాకు గౌరవ వేతనం 11050 రూపాయలు కానీ వేతనాలు ప్రతి నెల చెల్లించాల్సి ఉండగా 6 నెలలకు ఒక సారి వస్తున్నాయి. ఐదు నెలల నుండి వేతనాలు రాక కుటుంబాలు గడపక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో పని చేసే గోపాల మిత్రులంతా నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారే అని అన్నారు .ప్రజా ప్రభుత్వం అని చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మా బతుకుల్లో వెలుగు నింపుతాడని ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్నవును. అని అన్నారు తెలంగాణ లోనే అతి పెద్ద పండుగ అయినటువంటి దసరా పండుగ కు వేతనాలు రాక గోపాల మిత్రులు బిక్కు బిక్కుమంటూ ఎదురు చూస్తున్నారు అని వెంటనే.అధికారులు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి మాకు వేతనాలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని

అదేవిధంగామేము గత 25 సవచ్చరాల నుండి పశు సంవర్ధక శాఖ లో గోపాలమిత్రులుగా విధులు నిర్వహిస్తున్నారుమా విధులుపశువుల లో కృతిమ గర్భ ధారణగొర్రెల లో నట్టల నివారణ మరియు వాక్సినేషన్ లో ప్రభుత్వ పశు సిబ్బంది తో పాల్గొనడం.మరియు గేదెలు ఆవుల లో ఎఫ్ ఎం డి వాక్సినేషన్ ప్రోగ్రాం లో పాల్గొనడం.డాక్టర్ సలహా మేరకు పశువులకు అనేక వైద్య సేవలు అందిస్తున్నామని మా సంస్థను 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వున్నప్పుడు ఈ సంస్థను తీసుకురావడం జరిగిందని ఎలాంటి వేతనం లేకుండా వైద్య సేవలు అందిస్తున్నామని ఆ తరుణంలోవైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత 2006 లో 1200 గౌరవ వేతనం ప్రవేశపెట్టారని. ఆ తర్వాత 2000 ఇచ్చారు. రోశయ్య ముఖ్యమంత్రి అయిన తర్వాత 3500 పెంచారు అన్నారు అదేవిధంగా 2018 లో కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 8500 పెంచారని ఆ తరువాత పిఆర్సి తో కలిపి11050 వేతనం అయినది అదే ఇప్పటికీ వస్తున్నది .మేము ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా జీవితాల్లో సిఎం రేవంత్ రెడ్డి మా జీవితాల్లో వెలుగు నింపుతాడని ఎంతో ఎదురుచూసామని ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనబడటం లేదని వెంటనే దీనిపై అధికారులు చర్యలు తీసుకొని మాకు వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు



## సెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల

### – అధ్యాపకుల సమావేశం...

#### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ –25 అక్షరం న్యూస్ఃసెప్టెంబర్ 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల – అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లిదండ్రుల – అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థులు అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఢిల్లీ నుండి వచ్చిన ప్రమీలకు స్వాగతం పలికిన సమతా సైనికులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 25: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 21న నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ – యాక్టివిట్స్ సంస్థ(నిఫా) రాష్ట్రీయ అవార్డు అందుకొని గురువారం తిరిగి రామగుండం చేరుకున్న సమతా ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీలను సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు రామగుండం రైల్వే స్టేషన్ లో రిసీవ్ చేసుకుని పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ కళా , సేవా రంగాలలో సేవలందించిన వారిని నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ %ఆ% యాక్టివిట్స్ సంస్థ ఎంపిక చేసిన 48 మందిలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రమీల ఎంపిక కావడం వారికి గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అవార్డులు భవిష్యత్తులో మరెన్నో పొందాలని ప్రమీలతో పాటు సభ్యులందరికీ ఇలాంటి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ (ఆర్ఎఫ్ సి ఎల్), వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లాలో టీబీ ఛాంపియన్లకు శిక్షణా సదస్సు



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గద్దలపల్లి పిహెచ్సి లో టీబీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ పరిధిలోని 15 ఆమ్ సెంటర్లకు చెందిన 30 మంది టీబీ ఛాంపియన్లు పాల్గొన్నారు.ఈ శిక్షణ సదస్సులో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్ట్రిక్ లీడ్ దే వో జు శ్రీనివాస్ ప్రత్యేకంగా పాల్గొని, జిల్లాలో టీబీ వ్యాధి కేసులు తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, సదుపాయాలు వివరించారు. గతంలో టీబీ వ్యాధిని జయించి కోలుకున్నవారే "టీబీ ఛాంపియన్లు"గా గుర్తింపు పొందారని, వారు సమాజంలో మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.శిక్షణలో భాగంగా టీబీ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్సా విధానాలపై సమగ్ర సమాచారం అందించారు. అనంతరం పాల్గొన్న ఛాంపియన్లు తమ తమ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లలో గ్రామ సభలు, మహిళా సంఘాల సమావేశాలు, పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వేదికల ద్వారా ప్రజల్లో టీబీ పై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవి, గద్దలపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సృజన్, ఎంఎల్హెచ్పీలు, హెల్త్ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ తహ సేవ కార్యక్రమంలో ఐ జి విపుల్ కుమార్




భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్/

సత్యనారాయణపురం 81 బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ తహ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 81 బెటాలియన్ ఐ జి విపుల్ కుమార్ పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.తదుపరి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ఐ జి విపుల్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వచ్ఛత దినోత్సవం లో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయడం జరుగుతుందని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామాలు అభివృద్ధి చెందాలని స్వచ్ఛ తహ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు వర్మ ఎస్సైలు నర్సిరెడ్డి కేశవులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియదర్శిని డాక్టర్ నరేష్ సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఉన్నతాధికారులు జవానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గౌడ సంఘం కమిటీ ఏర్పాటు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. గురువారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షునిగా నగునూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర సత్తయ్య, కోశాధికారిగా కెక్కర్ల మోహన్, కార్యదర్శిగా ముక్కెర కొమురయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శంకర్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సతీష్ ముక్కెర సతీష్, పబ్బా మొగిలి, దాసరి రవి ఎన్నికైనారు. గౌడ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కెక్కర్ల రాములు, ముక్కెర ఓదెలు,జంగేటి కుమార్, కెక్కర్ల రమేష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య,మోత్కూరి శ్రీనివాస్, జంగేటి సత్తయ్య, ముక్కెర కిష్టస్వామి, కెక్కర్ల సారయ్య,ముక్కెర చిన్న, తాండ్ర లక్ష్మీ రాజం, వడ్లకొండ తిరుపతి, ముక్కెర హరీష్ పాల్గొన్నారు.

## బసంత్ నగర్ పి హెచ్ సీ సందర్శించిన డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వాణిశ్రీ



పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్ఃపెద్దపల్లి జిల్లాలోని బస్సు నగర్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యత ఏ పార్టీ తొలిసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన డాక్టర్ వాణిశ్రీని డాక్టర్లు సిబ్బంది శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సరళి డాక్టర్ హరిత భవాని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి- జిఎం లు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం కమ్యూనిటీ హాల్, సి.ఇ.ఆర్ క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు.ఈ పోటీల్లో బెల్లం పల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1, 2, రామ గుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకా రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని, ఆరోగ్యమైన ఉద్యోగులు ఉంటే, ఆరోగ్య సింగరేణి గా ఉంటుందన్నారు.కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్వోటుజిఎం లు బండి నారాయణ, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంతర్గాంలో ఘనంగా దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అమ్మ పేరు తో ఒక చెట్టు నాటాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు లో భాగంగా బీజేపీకీ పటిష్ట పునాదులు వేసిన మహా నేత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంతర్గం బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో గోలివాడ గ్రామంలో గురువారం చెట్టు నాటారు.అమ్మ పేరు తో ఒక చెట్టు కార్యక్రమం లో భాగంగా ఆ మహనీయునికి శతకోటి వందనాలు తెలిపారు. ఆ మహనీయులు చూపెట్టిన దారిలో బీజేపీ కార్యకర్తలు నడుచుకోవాలని , హైందవ ధర్మం కోసం పాటు పడాలని అన్నారు... ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, బాలసాని సత్యం గౌడ్, మాడ ప్రభాకర్ రెడ్డి, బొబ్బిలి రాము గౌడ్, తోటడి శ్రీనివాస్, దర్నీ రవీందర్, దుంపేటి రాజు, తీగుట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "అమ్మ పేరు తో ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా బీజేపీ లక్ష్మీనగర్ మండల శాఖ 224వ బూత్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కంధుల సంధ్యా రాణి హాజరయ్యారు. నివాళులర్పించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్, మండల జనరల్ సెక్రటరీ వేరబోయిన శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు కుక్కడపు మురళి, జక్కుల ఐలయ్య, మెరుగు శ్రీనివాస్, దండు సాయి పవన్, సిలారపు కళ్యాణ్ సుమంత్, శివ, ప్రణీత్, సంపత్, రాహుల్, కల్యాణ్, మనోహర్, హిమాన్ష తదితరులు పాల్గొన్నారు

# బల్లార్షా టు కాజిపేట్ ప్యాసింజర్ రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సికింద్రాబాద్ రైల్ నిలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కే ఉదయ్ నాథ్ ని కలిసి శాలువాతో సత్కరించి బలార్ష ప్యాసింజర్ రైలు ను సికింద్రాబాద్ వరకు పొడిగించాలని డి ఆర్ యు సి సి మెంబర్ అనుమాస శ్రీనివాస్ మెమోరాండం సమర్పించారు. గురువారం బలార్షా నుంచి కాజీపేట వరకు నడుస్తున్న రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించవలసిందిగా మరియు దాని సమయ వేళలను మార్చవలసిందిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ని కోరారు. ఉదయం భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ తర్వాత వెంటనే ఉండడంతో బలార్ష కాజీపేట రైలు సమయాన్ని ఉదయం 8 గంటలకు మార్చవలసిందిగా కోరడం జరిగింది స్పందించిన డిప్యూటీ జనరల్ మేనేజర్ త్వరలోనే సమయం మార్చి సికింద్రాబాద్ వరకు పొడిగించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అను మాస శ్రీనివాస్ రామగుండం కొంగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ -- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే

- గౌరవెల్లి రాజు పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళి

పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్



అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థీవ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఆర్.జి -1 జిఎం "స్వచ్ఛోత్సవ్" స్వచ్ఛత హీ సేవ 2025

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



భారత కేంద్ర ప్రభుత్వ బొగ్గు శాఖ ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛోత్సవ్ - స్వచ్ఛత హీ సేవ 2025" కార్యక్రమం ఈరోజు పవర్ హౌస్ కాలనీ లోని గ్రంథాలయంలో నిర్వహించడం జరిగింది. "ఒక రోజు - ఒక గంట - ఒక సాత్" అనే నినాదంతో స్వచ్ఛతా కార్యక్రమం జరిగింది."స్వచ్ఛోత్సవ్ 2025" అనేది స్వచ్ఛతా హీ సేవా 2025 లో భాగంగా నిర్వహించే పరిశుభ్రత పక్షోత్సవం. పరిశుభ్రత, పారిశుద్ధ్యం మరియు స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. మన ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దేశం కూడా పరిశుభ్రంగా మారుతుందని, పరిశుభ్రతను మనందరం మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని, అలాగే చుట్టుపక్కల వారికి కూడా ఈ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మలమూత్ర విసర్జనలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యక్తిగత విభాగ అధికారి రవీందర్ రెడ్డి, సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, ఇంచార్జ్ పర్యావరణ అధికారి మల్లిఖార్జున్ యాదవ్, భద్రతా అధికారి వీరా రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ సివిల్ వర ప్రసాద్, కొనుగోలు అధికారి బీమా, డివైపియం వేణు, సీనియర్ వ్యక్తిగత అధికారి శ్రావణ్ కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

# ఆకినపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయానికి షెడ్ నిర్మించిన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆకెనపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ స్వంత ఖర్చుతో 22 వేల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మించి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సహాయం చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. అమ్మవారి కరుణతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.దేవాలయం వద్ద భక్తులకు నీడ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించి, గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గోదావరి నది పుష్కర ఘాటు వద్ద ఏక్ దిన్ ఏ గంట ఏక్ సాత్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సమిష్టి కృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం గోదావరి నది పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్: నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్" కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది , మెప్మా సిబ్బంది పాల్గొని సమగ్ర పరిశుభ్రత డ్రైవ్ చేపట్టి ఒడ్డున ఉన్న ప్లాస్టిక్ , చెత్త ఏరి వేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ , పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక మైలు రాయి అని అన్నారు. ఈ కార్యక్రమం సమిష్టి కృషి శక్తి ని నిరూపించిందని అన్నారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శ్వేత . ప్రియ దర్శిని , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణా కర్ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్.

## జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్



మహబూబాబాద్ /మహబూబాబాద్ /కేసముద్రం తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో,కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్.విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు.అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్,



## లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

## ::జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి , సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్



లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. లిపారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారులి మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. లిజిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారులి జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ %-% రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వికరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## కార్మికుల కష్టాలు తీరాలంటే కేసముద్రం మళ్లీ మహబూబాబాద్ పరిధిలోకి రావాలి

### -ఏఐసీటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్ :-**




కేసముద్రం మండల కార్మికుల కష్టాలు తీరాలంటే ఈ మండలాన్ని మళ్లీ మహబూబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అన్నారు.కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి మార్చాలని కోరుతూ తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మండలంలో భవన నిర్మాణ కార్మికులు,వివిధ రంగాల్లో పనిచేసే దాదాపు 5 వేల మంది ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు,లేబర్ కార్డుల జారీ,పరిహారం క్లెయిమ్ దరఖాస్తుల కోసం తప్పనిసరిగా లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు.గతంలో మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలో ఉన్నప్పుడు 18 కిలోమీటర్ల దూరంలోనే పనులు పూర్తయ్యేవని తెలిపారు.అయితే ఇప్పుడు తొర్రూరు పరిధిలోకి మార్చడంతో 32 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తోందని, దాంతో ఒకరోజు మొత్తం సమయం వృథా అవ్వడమే కాకుండా ఆ రోజు కూలీ కూడా కోల్పోతున్నారని తెలిపారు. రోజువారీ కూలీతో కష్టపడి జీవనోపాధి నెట్టుకొస్తున్న కార్మికులపై ఇది అన్యాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరాలంటే సమీపంలోనే కార్యాలయం ఉండాలని అన్నారు. అయితే తొర్రూరుకు వెళ్లి రావడం వల్ల కార్మికులు ప్రయాణ ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజు సంపాదన పోతుందని, ఈ పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి అని మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేసముద్రం మండలాన్ని మళ్లీ మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, వాంకుడోత్ మొగిలి, ఎడ్ల శ్రీను, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయ బేరి మోగించిన బి ఎం ఎస్...

### 40 ఏళ్ల తర్వాత రెండవసారి గెలిచిన బిఎంఎస్... పోరా పోరి పోటీలో 5 - ఓట్ల తేడాతో ఓడిపోయిన ఐ ఎన్ టి యు సి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఎన్టిపిసి ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 6 నుంచి సాయంత్రం మూడున్నర వరకు జరిగిన ఎన్నికల్లో 212 ఓట్లకు గాను 208 ఓట్లు పోలయ్యాయి. బి ఎం ఎస్ 102 ఓట్లు సాధించగా ఐఎన్టియుసికి 94 ఓట్లు వచ్చాయి. కేవలం ఎనిమిది ఓట్ల మెజారిటీతో బి. ఎం. ఎస్ గట్టెక్కింది. ఐదు ఓట్లు మారితే ఫలితం మరోలా ఉండేది. ఎన్నికల్లో పోటీ చేసిన సిఐటియుకు 12 ఓట్లు వచ్చాయి. గతంలో కూడా ఐ ఎన్ టి యు సి 10 ఓట్ల తేడాతో ఓడిపోయింది. గతంలో జరిగిన రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఐ ఎన్ టి యు సి ఈసారి చతికిలబడింది. చాప కింద నీరులా బి ఎం ఎస్ అనూహ్య విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించింది. ఎన్టిపిసి రామగుండంలో మొట్టమొదటిసారి 40 ఏళ్ల క్రితం జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో కూడా బిఎంఎస్ విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ గెలుపు వరించలేదు. ఐ ఎన్ టి యు సి లో బలమైన నాయకుడు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో 75% పైగా ఓట్లు సాధిస్తుందని అందరు భావించారు. కానీ ఉద్యోగులు వారి విభిన్నమైన శైలిని కనబరిచారు. ఇప్పటివరకు వరుసగా మూడోసారి ఏ యూనియన్ గెలవలేదు. అదే సాంప్రదాయం పునరావృత్తమైంది. ఉదయం నుంచి కురిసే వర్షంలో మూడు యూనిట్ల నాయకులు మెయిన్ గేటు వద్ద టెంట్లు వేసుకుని ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఫలితాల అనంతరం బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు రంజిత్ మహేష్ మాట్లాడుతూ ఇది ఉద్యోగుల విజయం అని అన్నారు. కార్మికులు ఇచ్చిన తీర్పును గౌరవించే వారికి అనుకూలంగా పనిచేస్తామని అన్నారు. కార్మికులు ఎవరికి భయపడకుండా చక్కగా ఓటు వేసి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారని వారు కొనియాడారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందుల సంధ్యారాణి సోమారపు లావణ్య అరుణ్ కుమార్ సింగరేణి బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు బండారి కనుకయ్య బి ఎం ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పోగుల స్వామి గాండ్ల కొమురయ్య రాములు మేకల రామస్వామి కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్ పురుషోత్తం రాజు సాదుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఏఐటియుసి కృషి ఫలితమే సింగరేణిలో ట్రైపార్టైట్ అగ్రిమెంట్

### -గని ప్రమాదాల్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్లకు సూటబుల్ ఉద్యోగాలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**



సింగరేణి కంపెనీలో మైన్ యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాల డిపెండెంట్లకు ఇప్పటి వరకు టెక్నికల్ అర్హత ఉన్నవారికి మాత్రమే సూపర్వైజర్, టెక్నీషియన్ స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ నాన్-టెక్నికల్ డిగ్రీలు లేదా అర్హతలు కలిగిన వారసులకు మాత్రం అండర్గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ పోస్టులకే పరిమితం చేశారు. ఈ కారణంగా ప్రమాదాలలో మరణించిన చాలామంది ఉద్యోగుల పిల్లలకు తగిన సూటబుల్ ఉద్యోగం ఇవ్వకపోవడం వల్ల అసంతృప్తి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటియుసి సింగరేణి యాజమాన్యంతో చర్చించి స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ను చేర్చింది. ఫలితంగా 25-09-25న హైదరాబాద్లో డిప్యూటీ సిఎల్సి సమక్షంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం మధ్య ట్రైపార్టైట్ అగ్రిమెంట్ కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇకపై నాన్-టెక్నికల్ అర్హతలు కలిగిన డిపెండెంట్లకు కూడా గ్రేడ్%-%3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగాలు ఇవ్వబడతాయి. అలాగే గతంలో ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చి ఉంటే, వారికి కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ పోస్టులు కేటాయించబడతాయి. ఈ మేరకు యాజమాన్యం త్వరలో సర్క్యులర్ జారీ చేయనుంది. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గని కార్మికుల డిమాండ్లను పరిష్కరించేందుకు గుర్తింపు సంఘం కృషి చేస్తోందని, ఇప్పటికే కొన్ని ఒప్పందాల అమలుకు సర్క్యులర్లు వెలువడ్డాయని, మరికొన్ని డిమాండ్లు కమిటీల్లో చర్చించి త్వరలో అమలు చేయనున్నట్లు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిరాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, నాయకులు మడ్డి ఎల్లయ్య, వీరభద్రయ్య, ముఖ్య సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న నర్సింగ్ ప్రిన్సిపాల్

### విధుల నుండి తొలగించాలని ఏబీవీపీ డిమాండ్ -అదనపు కలెక్టరుకు విద్యార్థి సంఘాల నేతల ఫిర్యాదు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**



ల్యాబ్ ఫీజు, యూనిఫాం ఫీజు, పుస్తకాల ఫీజు పేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన్నను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి నేతలు గురువారం జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి నిధులు రావడంలేదని అందుకే విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు వేస్తామని, లేదంటే ఫెయిల్ చేసి జీవితం నాశనం చేస్తామని విద్యార్థులను బెదిరించడం పట్ల రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాజశేఖర్ హెచ్చరించారు. అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంటు రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్

### - సీఐటీయూ జిల్లా నూతన కమిటీ

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**






తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు 24 సెప్టెంబర్ 2025 న ధర్మారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యాడ్ లో ఆకుల రాజయ్య ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ మహాసభలకు సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ మహాసభలలో గడిచిన మూడు సంవత్సరాల ఉద్యమాలు, పోరాటాలు, సాధించిన విజయాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం. అనంతరం పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా ఎరవెల్లి ముత్యంరావు జిల్లా అధ్యక్షులుగా సీపెల్లి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖాజా కోశాధికారి ఎండి గౌసొద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇరుగురాల లచ్చయ్య కన్నూరీ రామచందర్,పైడిపల్లి నాగయ్య,కూనమల్ల అశోక్, దొడ్ల రాజబాబు, సహాయ కార్యదర్శులుగా రెడ్డిమల్ల నాగేశ్వర్,సురేష్,టీ శ్రీనివాస్,జంగపెల్లి నరేష్,గట్టయ్య,ఎదుల్ల రవికుమార్,కమిటీ సభ్యులుగా శాతరాజుల గంగాధర్,వేల్పుల భాస్కర్,దేవేందర్,ఆకుల నరేశ్,అంబాల లక్ష్మణ్,ఎనగందుల వెంకటేష్,దంత కనుకయ్య,సంపత్, శ్రీనివాస్, దొడ్డిపాటి కనుకయ్య,బందరీ అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది

# వంట నూనెల్లో ది బెస్ట్ ఆయిల్ ఇది..

## దీన్ని వాడారంటే మీకు ఎలాంటి వ్యాధులు ఉండవు..!

చాలా మంది వంట చేసేందుకు రిఫైన్డ్ నూనెలను ఉపయోగిస్తుంటారు. రిఫైన్డ్ పల్లి నూనె, పొద్దు తిరుగుడు విత్తనాల నూనె, బ్రాన్ ఆయిల్‌ను వాడుతారు. కానీ రీఫైన్ చేయబడిన వంట నూనెలు మన ఆరోగ్యానికి మంచివి కావని, గానుగలో ఆడించిన నూనెలను వాడితేనే మంచి జరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. రీఫైన్ చేయబడిన నూనెలను ఒక ఉష్ణోగ్రత వద్దకు వేడి చేస్తే వాటిల్లో హానికారక సమ్మేళనాల పరిమాణం పెరుగుతుంది. అలాంటి నూనెలను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడితే ఆ సమ్మేళనాల పరిమాణం మరింత పెరిగి అవి మన శరీరంలో చేరి మనకు తీవ్రమైన అనారోగ్యాలను కలగజేస్తాయి. అదే గానుగలో ఆడించిన నూనెలు అయితే అంత త్వరగా సమ్మేళనాలను ఏర్పరచవు. కాబట్టి గానుగలో ఆడించిన నూనెలను వాడాలని సూచిస్తుంటారు. అయితే అలాంటి నూనెల్లో ఆలివ్ నూనె కూడా ఒకటి. సాధారణంగా ఆలివ్ నూనె మనకు రీఫైన్డ్ చేయబడినది లభించదు. దీన్ని గానుగలో ఎలాగైతే తయారు చేస్తారో దాదాపుగా అదే క్వాలిటీతో మనకు లభిస్తుంది. దీన్నే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ అని కూడా పిలుస్తారు. ఈ క్రమంలో ఇలాంట ఆలివ్ ఆయిల్‌ను వాడితే ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.



గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌న నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా అడ్డుకోవచ్చు.హైబీపీ తగ్గేందుకు..ఆలివ్ ఆయిల్‌లో ఓలియోకాంథల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆలివ్ ఆయిల్‌ను వాడితే నొప్పులను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆలివ్ ఆయిల్ రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌ను వాడితే రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్‌ను కరిగించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్, స్ట్రోక్స్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు ఆలివ్ ఆయిల్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలను ఖర్చు చేసి కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు తగ్గుతారు.

టైప్ 2 దయాబెటిస్‌కు..టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులను నాశనం చేస్తుంది. జీర్ణాశయ అల్సర్లను తగ్గిస్తుంది. ఇలా ఆలివ్ ఆయిల్‌తో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని వంటల్లో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా రాత్రి పూట ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా అప్లై చేయవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి.

# తరచూ బిర్యానీని తింటున్నారా..?

## అయితే రోగాలకు స్వాగతం పలుకుతున్నట్లే..!

ప్రస్తుతం దేశంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా సరే ప్రజలు నాన్ వెజ్ రుచులను విడిచిపెట్టకుండా తింటున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో రీల్స్ లేదా యూట్యూబ్‌లో షార్ట్స్‌ను చూస్తున్న నెటిజన్లు వాటిల్లో వచ్చే ఫుడ్ వీడియోలను చూసి మైమరిచిపోతున్నారు. ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే చాలా వరకు రెస్టారెంట్లలో అనేక నాన్ వెజ్ వెరైటీలతోపాటు బిర్యానీ వెరైటీలు కూడా లభిస్తున్నాయి. అయితే ఘుమ ఘుమలాడే బిర్యానీని తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దాని రుచికి దాసోహం అయిపోయి బానిసగా మారితేనే కష్టం. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి జిహ్వా చాపల్యం తీర్చుకునేందుకు బిర్యానీని టేస్ట్ చేయవచ్చు. కానీ తరచూ బిర్యానీని తింటే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బిర్యానీని తరచూ తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు.అధికంగా క్యాలరీలు..బిర్యానీలో అధికంగా క్యాలరీలు ఉంటాయి. ఏ రకానికి చెందిన బిర్యానీ అయినా సరే కొంచెం అటు ఇటుగా క్యాలరీలు మాత్రం అధికంగానే ఉంటాయి. బిర్యానీ తయారీలో బియ్యం, మాంసం, నెయ్యి, అధికంగా నూనె, జీడిపప్పు వంటి వాటిని వాడుతారు. ఇవన్నీ అధికంగా క్యాలరీలను కలిగి ఉండే ఆహారాలే. కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో పెద్ద ఎత్తున క్యాలరీలు చేరుతాయి. ఇవి కొవ్వుగా మారుతాయి. ఈ క్రమంలో తరచూ బిర్యానీని తింటే అధికంగా బరువు పెరిగిపోతారు. వ్యాయామం లేదా శారీరక శ్రమ చేస్తే ఓకే. లేదంటే తరచూ బిర్యానీని తింటే స్థూలకాయం వస్తుంది. ఇది టైప్ 2 దయాబెటిస్, గుండె జబ్బులు, లివర్ వ్యాధులకు కారణం అవుతుంది.గుండె జబ్బులు వచ్చే ప్రమాదం..బిర్యానీలో కొవ్వులు అధికంగా ఉంటాయి. బిర్యానీలో అనారోగ్యకరమైన ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. వండే వారు నాణ్యత లేని నెయ్యి లేదా పామాయిల్ వంటి వాటిని వాడితే అలాంటి బిర్యానీలో కొవ్వులు ఇంకా అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌లకు కారణం అవుతుంది. బిర్యానీలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇందులో సోడియం ఉంటుంది కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో సోడియం స్థాయిలు సైతం పెరుగుతాయి. దీంతో బీపీ పెరుగుతుంది. ఇది హార్ట్ స్ట్రోక్‌లకు కారణం అవుతుంది. అలాగే కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు చేటు..బిర్యానీని అధికంగా తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి ఏర్పడుతుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గుండెలలో మంట, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. అలాగే బిర్యానీలో ఉండే మసాలాల కారణంగా కొందరికి పొట్టలో తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది విరేచనాలను కూడా కలిగిస్తుంది. బిర్యానీని తరచూ అధికంగా తినడం వల్ల జీవన శైలి సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌తోపాటు గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుందని అంటున్నారు. బిర్యానీని తింటే కొందరికి పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో పోషకాహార లోపం ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. కనుక బిర్యానీని తరచూ తినకూడదని, ఎప్పుడో ఒకసారి అయితే ఫర్వాలేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.





# షుగర్ ఉన్నవారికి దివ్య ఔషధం ఈ పండ్లు..

అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ప్రత్యేకంగా వీటికి ఒక సీజన్ అంటూ ఏమీ ఉండదు. అనారోగ్యంగా ఉన్నవారు చాలా మంది అరటి పండ్లను శక్తి కోసం తింటారు. దీంతో రోగం నుంచి త్వరగా కోలుకోవచ్చని భావిస్తారు. అరటి పండ్లను తినడం వల్ల శక్తి లభించడమే కాక పోషకాలు కూడా అందుతాయి. క్రీడాకారులు సైతం తక్షణ శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే మనకు సాధారణంగా లభించేవి పసుపు రంగులో ఉండే అరటి పండ్లు. కానీ ఈ పండ్లలోనూ అనేక రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఒక రకమే ఎరుగు రంగు అరటి పండ్లు. ఇవి కూడా మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి, పసుపు రంగు పండ్లకు, వీటికి తేడా ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.పోషకాలు అధికం..ఎరుపు రంగు అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో కెరోటినాయిడ్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ అరటి పండ్ల తొక్క ఎరుపు రంగులో ఉంటుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల వీటి తొక్కకు ఎరుపు రంగు ఉంటుంది. అందువల్ల ఎరుపు రంగు అరటి పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు, ఇతర ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది.

కంటి చూపు పెరిగేందుకు..ఈ అరటి పండ్లలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి6 ఉంటుంది. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా సురక్షితంగా ఉండవచ్చు.దయాబెటిస్ సమస్యకు..ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఈ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు రంగులో ఉండే అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కానీ ఎరుపు రంగు అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఎందుకంటే వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. పైగా యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# స్ట్రాబెర్రీలను అంత తేలిగ్గా తీసుకోకండి..

## వీటితో కలిగే లాభాలు



స్టాబెర్రీలను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ వీటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మాత్రం ఎవరూ వీటిని అంత సులభంగా విడిచిపెట్టరు. స్ట్రాబెర్రీలు రుచిగా ఉండడమే కాదు మనకు కావల్సిన అనేక పోషకాలను అందిస్తాయి. స్ట్రాబెర్రీలను పోషకాలకు నిలయంగా చెప్పవచ్చు. వీటిల్లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు ఎన్నో రకాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. కనుక స్ట్రాబెర్రీలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. రోజుకు ఒక కప్పు స్ట్రాబెర్రీలను తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో దాదాపుగా 98 శాతం వరకు లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేందుకు సహాయం చేస్తుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి.కొలెస్ట్రాల్‌కు చెక్..స్ట్రాబెర్రీలు ఎరుపు రంగులో ఉండేందుకు కారణం వాటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ అని చెప్పవచ్చు. ఆంథోసయనిన్స్ ఒక రకమైన యాంటీ ఆక్సిడెంట్ జాబితాకు చెందుతాయి. ఫ్లేవనాయిడ్స్ జాబితాకు ఇవి చెందుతాయి. అలాగే స్ట్రాబెర్రీలలో ఎల్లాజిక్ యాసిడ్ ఉంటుంది. క్వర్సెటిన్, పాలిఫినాల్స్ కూడా అధికంగానే ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. స్ట్రాబెర్రీలలో ఉండే ఆంథో సయనిన్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగు పరుస్తాయి. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి.గుండె ఆరోగ్యానికి..స్ట్రాబెర్రీలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు రక్త నాళాలు వాపులకు గురి కాకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. తరచూ స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే హార్ట్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. స్ట్రాబెర్రీలు రుచికి తియ్యగా ఉంటాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఉండే పలు సమ్మేళనాలు ఇన్సులిన్‌ను శరీరం సక్రమంగా ఉపయోగించుకునేలా చేస్తాయి. కనుక స్ట్రాబెర్రీలను తింటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. దయాబెటిస్ అదుపులో ఉంటుంది.జీర్ణ వ్యవస్థకు..స్ట్రాబెర్రీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక కప్పు స్ట్రాబెర్రీలను తింటే సుమారుగా 3 గ్రాముల మేర ఫైబర్‌ను పొందవచ్చు. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు మెదడు కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఈ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. తరచూ స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే మెదడు యాక్టివ్‌గా ఉండడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నాడీ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు






కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అని ఆడపడుచులందరూ ఒకచోట చేరి ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ప్రకృతి పండుగ అని అన్నారు. అనంతరం ఆబాది జమ్మికుంట లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు పలు అంశాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ ఎం. శ్రీధర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి నిధుల వర్షం. ప్రణవ్ కృషితో 30 కోట్లు మంజూరు

**యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గం నిధుల వర్షం నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కృషితోనే అభివృద్ధి సాధ్యమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడిగ శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కృషి, పట్టుదల ఫలితంగా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం హుజురాబాద్ పట్టణానికి రూ.15 కోట్లు,జమ్మికుంట పట్టణానికి రూ.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క కష్టాలను చవిచూసిన వ్యక్తిగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, హుజురాబాద్ అభివృద్దే తన ధ్యేయమని పదేపదే స్పష్టం చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం గ్రామాల నుండి పట్టణాల దాకా ఉన్న మౌలిక వసతుల లోపాలను అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి సమస్యలను వారికి వివరించడం జరిగిందనీ, ఈ నిధుల మంజూరుతో హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీలలో నిలిచిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి కొన్ని మౌలిక సదుపాయాల పనులు వేగవంతం కానున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డుకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రణవ్ బాబు ధ్యేయమని తెలిపారు. అదే విధంగా, భవిష్యత్తులో కూడా మరింత ఎక్కువ నిధులు సమకూర్చడానికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా, ప్రజా సంక్షేమం కోసం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఎనలేని కృషి చేస్తున్నటువంటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు మరియు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం

- ఎమ్మెల్యే కృషి వలనే మున్సిపాలిటీలకు నిధులు మంజూరు.
- సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్





కరీంనగర్/జమ్మికుంట / సెప్టెంబర్25/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వంతో పోరాటం చేయడం వలనే నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీలకు 30 కోట్లు మంజూరు అయ్యాయని సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. చైర్మన్ సంపత్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీకి 15 కోట్లు, హుజురాబాద్ మున్సిపాలిటీకి 15 కోట్లు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కానీ ప్రభుత్వంతో పోరాడి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, రామడుగు రవీందర్ రావు, వార్డు అధ్యక్షులు పొనగంటి సందీప్, పనికారి రమేష్, ఎమ్ .మొగిలి, మంద రాజేష్, ఎండి సలీం, నాయకులు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న విజయదశమి..

**వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ**



కరీంనగర్/జమ్మికుంట/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగల తేదీలను వేద పండితుల మండలేముల దుర్గ పసాద్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా పండితులు దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 29 సోమవారం నాడు సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 02 గురువారం రోజున విజయదశమి (దసరా) నిర్వహించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులతో బతుకమ్మ, దసరా పండుగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని దుర్గ ప్రసాద్ శర్మ ప్రజలకు తెలిపారు.


## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత భీష్మాచారి



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్) మండలంలోని పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యతని భీష్మ చారి అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భవాని మాత ఆశీస్సులతో అమ్మవారి ప్రకృతి ప్రతిరూపంగా భావిస్తూ ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించాలని ఈ పండుగ పర్యావరణహితంగా సర్వప్రాణి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు అదేవిధంగా మట్టి విగ్రహాలను వాడదాం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను మానుదాం పూజ సామాగ్రిని వినియోగానికి స్టీలు వెదురు బుట్టలు ఆడదాం ప్లాస్టిక్ రహిత భవాని మాత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామని అన్నారు కార్యక్రమంలో ప్లాస్టిక్ గ్లాసులను బాటిల్స్ ప్లాస్టిక్ విస్తార్లను నిషేధిద్దామని పిలుపునిచ్చారు అదేవిధంగా స్టీల్ ప్లేట్లు గ్లాసులు మోతుకాకులు అరటి బెరడు విస్తార్లు వాడదాం శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి గీతాలు భజన పాడుదాం సినిమా పాటలు అరికడదాం నిమజ్జనం నాడు విద్యుత్ పట్ల శ్రద్ధగా వహించడం ప్రమాదంలో జరగకుండా చూసుకుందామని పిలుపునిచ్చారు

మన మండలం మన గ్రామం మనం మన వాడ ప్లాస్టిక్ రహిత గ్రామాలను ప్లాస్టిక్ రహిత వార్డులను పాస్టిక్ రహిత మండలాలను తీర్చిదిద్దుకునే బాధ్యత మనపై ఎంతైనా ఉందని ప్రకృతిని మనం కాపాడితే మనల్ని ప్రకృతి కాపాడుతుందని ఒక నమ్మకంతో కృత నిశ్చయంతో ప్రతి ఒక్కరి బాధ్యతని ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు చేయి చేయి కలుపుదాం ప్లాస్టిక్ ను తరుముదాం అనే నినాదంతో ముందుకు వెళితే జయం మనదేనని సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మ చారి పిలుపునిచ్చారు

## భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి ఎస్సై దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్) గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మానేరు పరివాహక ప్రాంత రైతులు ప్రజలు మరియు మానేరు పరివాహక ప్రాంత గ్రామాలు అయిన గుండ్లపల్లి కేశవాపూర్ కనగర్తి మడక. పోత్కపల్లి రూప్ నారాయణపేట బాయమ్మపల్లి ఇందుర్తి గుంపుల గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని మానేరు పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని భారీ వర్షాల కారణంగా లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహం మానేటిలో ఎక్కువ ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గూడెం దగ్గర నక్కల వర్రె కొలనూరు సమీపంలో రోడ్డాం అదేవిధంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు ఓదెల ఉప్పరపల్లి లో నీటి ప్రవాహం పెరిగే ప్రమాదం ఉంది కనుక గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాల కోసం మహిళలు ప్రజలు పూలు తెంపుకోవడానికి తడిగా ఉన్న చెట్లను తాకడం వల్ల కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని పూలు కోసేటప్పుడు జాగ్రత్త వహించాలని గ్రామాల ప్రజలను ఎస్సై దికొండా రమేష్ కోరారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.ప్రతి ఇంటి ఆవరణలో, ప్రతి కాలనీలో సాంప్రదాయంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ వేడుకల్లో మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఎమ్మెల్యే దంపతులు తెలంగాణ సంప్రదాయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %-% "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ. ఈ పండుగ ద్వారా మహిళల సృజనాత్మకత, ఐక్యత, ఆచారాలు ప్రతిఫలిస్తాయి. ప్రభుత్వం పక్షాన బతుకమ్మ పండుగలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరపడం గర్వకారణం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబురాలను మరింత అందంగా తీర్చిదిద్దారు.



## పాలు పట్టే దశలోనే భారీ వర్షాలకు నేలకొరిగిన వరి చేను



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్) ఆరుగాలం కష్టపడ్డ రైతులకు వరణదేవుడి రూపంలో శాపంగా మారింది అక్కడ ఇక్కడ కష్టపడి చాలీచాలని యూరియా బస్తాలతో కష్టపడి కాపాడిన వరి పొలాలను చూసి పాలు పోసుకునే దశలోనే వర్ణ దేవుడు కూడా రైతుపై కన్నేరు చేశాడని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బాయమ్మపల్లి గ్రామంలో ఓ వరిసెను పాలు పోసుకునే దశలోనే పూర్తిగా నేలమట్టం అయింది అది చూసిన రైతుకు గుండె ఆగిపోయినంత పని అయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా మండలంలో పలు గ్రామాలలో రైతుల పరిస్థితి ఆగోమ్య గోచరంగా తయారైందని కష్టపడి పండించిన పంటను వర్ణ దేవుడు రూపంలో పాలు పట్టే దశలోనే వరి చేను పూర్తి నేలమట్టం అవడం చూసి రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు అదేవిధంగా మండలంలో పలు గ్రామాలలో ఇదే పరిస్థితి ఏర్పడింది మొన్నటిదాకా యూరియా బస్తాల గోస మరి ఇప్పుడు వర్ణదేవుడు విరుచుకు పడడంతో రైతుల పరిస్థితి ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్న పరిస్థితి భారీ వర్షాలకు అన్నదాత విలవిలలాడుతున్నాడు ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకొని నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు.

# ఎన్ టి పి సి రామగుండం గుర్తింపు ఎన్నికల్లో రెండు యూనియన్లకు ఎన్బిసి మెంబర్ షిప్

**బి ఎం ఎస్ కు1.. ఐఎన్టియుసి కి 1**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండం లో గురువారం జరిగిన ఎన్బీసీ మెంబర్స్ ఎన్నికలలో ఫలితాలు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఆయన ప్రకటన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఎ న్టిపిసీ రామగుండం %ఌ% తెలంగాణ పరిధిలో ప్రతినిధి సంఘాన్ని నిర్ణయించడానికి సెప్టెంబర్ 25, 2025న ఎన్నికలు నిర్వహించబడ్డాయి. జాతీయ ద్వైపాక్షిక కమిటీ (ఎన్ బి సి) అవగాహన ఒప్పందం ప్రకారం 21 జూన్ 2016న అమలులోకి వచ్చిన నిబంధనల మేరకు ఈ ఎన్నికలు జరిగాయి.

ఈ ఎన్నికల్లో పాల్గొన్న సంఘాలకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి:ఎన్టిపిసీ కర్మిక్ సంఘ్ %-% 102 ఓట్లు

ఎన్టిపిసీ మజ్దూర్ యూనియన్ %-% 94 ఓట్లుఎన్టిపిసీ యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ %-% 12 ఓట్లు

60 శాతం కంటే ఎక్కువ ఓట్లు ఏ సంఘం సాధించనందున, కనీసం 15 శాతం పైగా ఓట్లు సాధించిన రెండు సంఘాలకు ఒక్కొక్క ప్రతినిధిని నామినేట్ చేసుకునే అర్హత లభించింది.

దీని ప్రకారం, ఎన్టిపిసీ కర్మిక్ సంఘ్ 49.04 శాతం ఓట్లు, ఎన్టిపిసీ మజ్దూర్ యూనియన్ 45.19 శాతం ఓట్లు సాధించాయి. ఈ రెండు సంఘాలు ఎన్టిపిసీ రామగుండం %ఌ% తెలంగాణకు జాతీయ ద్వైపాక్షిక కమిటీలో ఒక్కొక్క సభ్యుడిని పంపనున్నాయి.జాతీయ ద్వైపాక్షిక కమిటీ అవగాహన ఒప్పందంలోని నిబంధనల ప్రకారం, ప్రతినిధి సంఘం పదవీ కాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. ఈ పదవీ కాలం రహస్య ఓటు ద్వారా ఎన్నికైన మొదటి సమావేశం నుంచి ప్రారంభమవుతుంది. నిర్ణీత కాలం పూర్తయిన తరువాత ఆ సంఘం ప్రతినిధి హోదా కోల్పోతుంది. అయితే రామగుండం ప్లాంట్ సమస్యలు ఇతర ఉద్యోగుల డిమాండ్లపై రెండు యూనియన్లు చర్చించనున్నాయి అనే అంశంపై క్లారిటీ లేదు. కాగా రెండు యూనియన్లకు 60 శాతంపైగా ఓట్లు రాకపోవడంతో రెండు గెలిచినట్టేనని పలువురు భావిస్తున్నారు. ఐ ఎన్ టి యు సి ఓడిపోలేదని ఎన్నికలను కొందరు సరిగ్గా అర్థం చేసుకోవడంలేదని సీనియర్ నాయకులు ఒకరు తెలిపారు.

# భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఆధ్వర్యంలో భరతనాట్య నృత్య ప్రదర్శన





- **భరత నాట్య నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు.**
- **ఈ నెల 26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25 /అక్షరం న్యూస్ : పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల భాగంగా బుధవారం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారుల చే నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శన అలరించింది. నటరాజ క్లాసికల్ డాన్స్ ఇన్స్టిట్యూషన్ నాట్యచారిణి లక్ష్మి లిఖిత ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని నృత్యాలతో భక్తులని అలరించారు. 04 ఏళ్ళ వయసు నుండి 08 ఏళ్ళ వయసు కలిగిన చిన్నారుల నృత్యా లకు భక్తులు ముగ్ధులయ్యారు. నృత్యా చేసిన చినర్ల పేర్లు హాసిని, కృతిక, కార్తీక, దీక్ష, తను శ్రీ, వేక్షిత, తనుజ, దీక్షిత, ప్రహాసిని, ఆముక్త మాల్యద నృత్య ప్రదర్శనతో అలరించారు. చిన్నారులను సాల్వత తో భక్తులు మరియు కమిటీ సభ్యులు సత్కరించారు. చిరు బహుమతి అందించారు.

**26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు**

భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ముగ్గులు పోటీ శుక్రవారం ఉదయం 10:30 కు మొదలవుతుందని తెలిపారు. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి స్వగృహం సమీపంలో కలదు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన వారికీ బహుమతులు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి వారి సేవలకు కనిపిస్తున్న వృక్షాలే ప్రత్యక్ష నిదర్శనం



**జె. ఉపేందర్., స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ : స్థానిక సబ్ జైల్ బయట ప్రాంగణంలో, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ జె. ఉపేందర్ మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి వారి కార్యక్రమాలు, తాను గత నాలుగు సంవత్సరాలుగా చూస్తున్నానని, నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హరిత యజ్ఞం చేస్తున్నారు. గ్రీన్ భద్రాద్రి వారి సేవలు వెలకట్టలేనివని, మున్ముందు భద్రాచలం విచ్చేయు భక్తులకు, పట్టణ ప్రజలకు ఉపయోగకరమైన మరిన్ని కార్యక్రమాలు గ్రీన్ భద్రాద్రి వారు చేపట్టాలని, మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తిప్పన సిద్దులు మాస్టార్, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, బిర్రు సుధాకర్, రామరాజు, దాసరి శేఖర్, స్పెషల్ సబ్ జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25 /అక్షరం న్యూస్ : జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల. రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భద్రాచలం లోని పార్టీ కార్యాలయంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, డివిజన్ నాయకులు దాసరి సాయన్న మునిగల. శివప్రశాంత్, భాస్కర్, మహేశ్వరి, కుమారి, కృష్ణవేణి, రమాదేవి, షకీరా తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ -2 మున్సిపల్ కమిషనర్గా ఉదయ్ కుమార్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర న్యూస్ ) సెప్టెంబర్ 25 : రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యాడ లక్ష్మి- ప్రభాకర్ ల పెద్ద కుమారుడు కొయ్యడ ఉదయ్ కుమార్ టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల్లో టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించడంతో గ్రేడ్ - %శ్రీశ్రీ% మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం ఉద్యోగం సాధించాడు. గతంలో ఉదయ్ సింగరేణిలో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ 1 ఫలితాల్లో విజయం సాధించడం పట్ల ఆయన తల్లిదండ్రులతో పాటు రఘునాథపల్లి గ్రామ ప్రజలు, శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా చిన్న కుమారుడు కొయ్యాడ ప్రణయ్ కుమార్ గతంలో ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి ఐఏఎస్ గా ఎంపికై ప్రస్తుతం నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.దింతో ఒక్క ఇంటిలో ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు ఆధ్వర్యంలో ఫార్మాసిస్ట్ డే



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు అధ్యక్షులు నక్క వెంకన్న ఆధ్వర్యంలో సభ్యుల లయన్ కామేష్ పుట్టినరోజు వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా కామేష్ తో పాటు విజయసాయిరెడ్డి మరికొందరు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అదేవిధంగా గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ దుర్గపు నాగరాజు కి లైన్స్ క్లబ్ ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ ప్రెసిడెంట్ నక్క వెంకన్న,శాంతరావు, కామేష్, విజయభాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి శ్రీను , బ్యాంకు రెడ్డి, మహేంద్ర, గుప్తా, శ్రీనివాస్ రావు, రమణ , దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 25: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బతుకమ్మ సంబరాలను వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలను పిహెచ్సీలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమం లో పిహెచ్సీ వైద్యాధికారి స్రవంతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కమలహాసన్, డాక్టర్ శ్రీతేజ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం మండలంలో ఇందిరమ్మ ఇల్లు ఎస్టీ జాబితాలో మంజూరైన 11 కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎస్టీ జాబితాలో భద్రాచలం మండలం నుంచి 11 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవడం జరిగింది. వారికి ఇంటి పట్టాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అర్హులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ సర్టిఫికెట్ సినిమాకు పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి పలువురు నెటిజన్ల విమర్శలు



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

## అభిషేక్ సిక్సర్ల రికార్డు..

సూపర్ ఫామ్ లో ఉన్న భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ తన ఖాతాలో మరో అరుదైన రికార్డును వేసుకున్నాడు. బుధవారం దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుతమైన అర్ధ సెంచరీ (37 బంతుల్లో 75, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ క్రమంలో అసియాకప్ ఒక ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్ గా కొత్త రికార్డును నెలకొల్పాడు. కేవలం 5 మ్యాచ్ ల్లోనే తను ఈ ఘనత సాధించడం విశేషం. గతంలో ఈ రికార్డు శ్రీలంకకు చెందిన ఓపెనర్ సనత్ జయసూర్య పేరిట ఉంది.2008 ఎడిషన్ లో తను 14 సిక్సర్లు బాదడం విశేషం. అప్పుడు ఈ టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరిగింది. టోర్నీ ఇప్పటివరకు 16 సిక్సర్లు బాదిన అభిషేక్.. బంగ్లాపై మ్యాచ్ లో ఐదు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.




# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

## నాలుగవ రోజుకు చేరుకున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు





జనగామజిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 25: మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీమహాదేవ స్వామి ఆలయాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాలుగవ రోజైన గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీకాత్యాయనీ దేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామదాసు భజన మండలీ సేవా సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో బైరి లక్ష్మి. కృష్ణవేణి బృందం సభ్యులు కుంకుమ పూజలతో పాటు భజనలు చేశారు. కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ లగిశెట్టి బిక్షపతి-బాలమణి పులి అంజనేయులు, ఓరుగంటి శంకర్ లింగం, కూరెళ్ల పెద్ద ఉపేందర్. పిండిప్రోలు శ్రీనివాస శర్మ. వేదకుమార్. వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి



హైదరాబాద్,సెప్టెంబర్ 25 అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణం గా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయ మానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది.

# ఓజీ షోలో విషాదం

**స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు**



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలం లోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పాకిస్థాన్ ఆటగాళ్లపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు



భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లో అతిగా ప్రవర్తించిన ఆ ఇద్దరు పాక్ క్రికెటర్స్ పై భారత్ క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్ర మించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వని పక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత గన్‌షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. అప్పుటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా..బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను అని వ్యాఖ్యానించాడు. హారిస్ రవూఫ్ ఏకంగా జెట్ ఫ్లైట్‌లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ చేష్టలు ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్‌ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించింది. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడిం చాడు.

# ఫైనల్‌కు 12వ సారి భారత్ !




ఆసియా కప్ 2025లో, భారతీయ జట్టు చాలా మంచి ప్రదర్శన ఇచ్చి ఫైనల్‌కి వెళ్ళింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీమ్ ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి సూపర్-4 రౌండ్‌లో అధిపత్యం చూపి, సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడటానికి సిద్ధంగా ఉంది. ఇది ఇండియా ఆసియా కప్‌లో 12వ ఫైనల్. ఈ టోర్నమెంట్‌లో ఇండియా చాలా బాగా ఆడింది. గ్రూప్ స్టేజ్, సూపర్-4 రౌండ్‌లో టీమ్ ప్రతి మ్యాచ్‌లో తన శక్తి చూపించింది. ఫైనల్‌లో ఇండియాకి పాకిస్థాన్‌తో సమరం ఉండవచ్చు. ఇండియా ఆసియా కప్ చరిత్రలో 11సార్లు ఫైనల్ ఆడింది, అందులో 8సార్లు గెలిచింది. 1984, 1988, 1995, 1999, 2010, 2016, 2018, 2023లో భారత ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి ఇండియా కోసం యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. 5 ఇన్నింగ్స్‌లలో 248 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్, రెండు మ్యాచ్‌లలో అర్ధ శతకాలు కొట్టాడు, పాకిస్థాన్‌తో సూపర్-4లో 74 పరుగులు, బంగ్లాదేశ్‌తో 75 పరుగులు చేశాడు. అభిషేక్ దూకుడు బ్యాటింగ్ టీమ్ ఇండియాని ప్రతి మ్యాచ్ లో బలమైన స్థితిలో నిలబెట్టింది. అభిషేక్ రెండు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కూడా గెలిచాడు. భారత్ గెలుపులో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సహకారం కూడా ముఖ్యమైంది. అయన ఈ టోర్నీలో 12 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో, రెండు బంతులకు రెండు వికెట్లు తీసి, ప్రతిపక్ష జట్టుని డిఫెన్స్‌లో పడేశాడు. అయన బౌలింగ్‌లో ఇండియా టీమ్‌కి చాల సార్లు ముఖ్యమైన విజయాలు అందిచింది. భారత్ ఇప్పుడు సెప్టెంబర్ 26న సూపర్-4లో ఆఖరి మ్యాచ్ శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే శ్రీలంక ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. కానీ ఈ మ్యాచ్ ఇండియాకి ఫైనల్ ముందు సన్నాహకంగా ఉపయోగపడనుంది.

ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా ఫైనల్‌లో టైటిల్‌ని కాపాడుకోడానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబరు 28న ఫైనల్‌లో పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్‌తో ఏదో ఒక జట్టుతో ఆడనుంది. బంగ్లాదేశ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రస్తుతానికి, ఆసియా కప్ సూపర్ 4 పట్టికలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే ముందంజలో ఉంది, కానీ రెండు జట్లు 4 పాయింట్లతో ఉన్నాయి. నికర రన్ రేట్ మాత్రం వేరుగా ఉంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఓడిస్తే, ఆసియా కప్ 2025లో భారతదేశం %జం% పాకిస్తాన్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం దుబాయ్‌లో నాల్గోసారి మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది . గాయం కారణంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చినందున, పాకిస్తాన్ కెప్టెన్ లిట్టన్ దాస్ రంగంలోకి దిగుతాడా అనేది కూడా ఆసక్తికరంగా ఉంటుంది.

ఈ టోర్నమెంట్‌లో భారతదేశం యొక్క ఫామ్ ప్రశంసనీయం. ఐదు విజయాలతో, భారతదేశం అజేయంగా నిలిచింది. బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. పాకిస్తాన్ కూడా ఈ సీజన్‌లో భారతదేశం చేతిలో రెండుసార్లు ఓడిపోయింది. అందువల్ల, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరుకున్నా, భారత జట్టు విజయానికి మంచి అవకాశం ఉందని భావిస్తారు.

# వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం జట్టు ప్రకటన

**రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లకు దక్కని చోటు**



అక్టోబరు నుంచి వెస్టిండీస్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలో పనిచేసిన సెలెక్షన్ కమిటీ 15 మందితో టీమ్‌ను సమకూర్చింది. కానీ, ఇందులో రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లేకపోవడం టీమ్ఇండియా ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేసింది. రాబోయే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త టీమ్‌ను ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. విండీస్ జట్టుతో జరగనున్న ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తాడు. గిల్ తొలిసారి స్వదేశంలో జరిగే టెస్టు సిరీస్‌కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా కాలి బొటనవేలు గాయం నుంచి ఇంకా కోలుకోని కారణంగా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోలేదు. టెస్టు జట్టులో పంత్ లేకపోవడం ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది. పంత్ ఉంటే టీమ్ఇండియా కష్టాల్లో ఉంటే ఆదుకునేవాడని టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ లో అద్భుతంగా రాణించిన బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా జట్టులోకి చేర్చుకోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. జట్టులో మిడిల్ ఆర్డర్ బలమైన వీరిద్దరూ లేని టీమ్ఇండియాను ఊహించడం కష్టమని వారి ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. 2025 ఆసియా కప్ ఫైనల్ ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్‌లో జరిగిన నాలుగు రోజుల తర్వాత అనగా అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సిరీస్ ఓపెనింగ్ మ్యాచ్ జరుగుతుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. వెస్టిండీస్‌తో జరగనున్న ఈ టెస్టు సిరీస్‌కు బీసీసీఐ ప్రకటించిన జట్టు..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్ జగదీశన్.

# బిగ్ బాష్ లీగ్‌లోకి రవిచంద్రన్ అశ్విన్



భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్ బౌలర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్.. ఆస్ట్రేలియాలోని ప్రముఖ బిగ్ బాష్ లీగ్ టీ20 టోర్నమెంట్‌లో ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. సిడ్నీ థండర్ జట్టు తమ 15వ బీబీఎల్ సీజన్ కోసం అశ్విన్‌ను తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీని ద్వారా బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న అత్యంత ప్రసిద్ధ, సీనియర్ భారతీయ ఆటగాడిగా రవిచంద్రన్ అశ్విన్ ఘనత సాధించారు. బిగ్ బాష్ లీగ్‌లో ఆడుతున్న మొదటి భారతీయ ఆటగాడు అశ్విన్ అని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ.. ఆ గౌరవం భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ కు దక్కుతుంది. ఉన్ముక్త్ చంద్ భారత క్రికెట్ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత, 2021-22 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ అమెరికా కోసం క్రికెట్ ఆడుతున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఐపీఎల్‌తో సహా భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి పదవీ విరమణ చేసిన ఆటగాళ్లు మాత్రమే విదేశీ టీ20 లీగ్‌లలో పాల్గొనడానికి అర్హులు. ఈ విధంగా చూస్తే, భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్‌లో చేరిన రెండో భారతీయ ఆటగాడు, అత్యంత ప్రముఖ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్. రవిచంద్రన్ అశ్విన్ గతేడాది డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి, గత నెలలో ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ప్రకటించారు. ఈ రిటైర్మెంట్ నిర్ణయమే అతనికి విదేశీ లీగ్‌లలో ఆడేందుకు మార్గం సుగమం చేసింది. 38 ఏళ్ల అశ్విన్ తన 221 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో సహా ఐదు జట్ల తరఫున ఆడి 187 వికెట్లు తీశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609